క్లుప్తంగా

స్వేరోస్ బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న స్వేరోస్ నాయకులు

హుజూరాబాద్: ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం స్వేరోస్ నాయకులు హుజూరాబాద్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చదువు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడిదొడ్డి సంపత్, ఆకినపల్లి వెంకటేశ్వర్లు, ఈసంపల్లి రమేష్, ఆకునూరి ప్రశాంత్, కుండే రాము, పులాల నరేందర్, అంబాల రజనీకాంత్, ఆకినపల్లి ప్రవీన్, ఎర్ర రాజు, గడప రాజులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జమ్మికుంట: మండలంలోని సైదాబాద్ గ్రామంలో బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ లక్ష్మీనరసింహ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గైనకాలజిస్టు నికిత 150 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల వికాస సంస్థ మేనేజర్ పబ్బు సులోచన, పీఆర్‌వో సుభాస్, పాషా, బాలవికాస కోఆర్డినేటర్లు సుమలత, స్వామ, పంచాయితీ కార్యదర్శి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



సన్మానిస్తున్న బాల్యమిత్రులు

హుజూరాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన హుజూరాబాద్ పట్టణానికి చెందిన దేవరకొండ సంతోష్‌ను బాల్యమిత్రులు ఆదివారం ఘనంగా సత్కరించారు. మిత్రులు పరాకుశం కిరణ్‌కుమార్, మాజీ ఎంపీపీ వెంకటరాజం, చాంద్, టీఎస్ సింగ్, శంకర్, సుధీర్ గౌడ్, ఇజిగిరి సమ్మయ్య, దశరథం, నలుబాల వేణుగోపాల్, నల్ల సురేందర్, భూసారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: పట్టణంలోని 22వ వార్డులో శనివారం డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీలు, రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి, పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని, సమస్యాత్మక ప్రాంతాల్లో పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు దేశిని కోటి, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పూలమ్మ, మొగిలి, వార్డు అధ్యక్షుడు మంద రాజేష్, ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు



మొక్కలు నాటుతున్న సేవా సంస్థ సభ్యులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట ఎస్సీకాలనీలో ఆదివారం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సంఘం భవనం ఆవరణలో రెండువందల మొక్కలు నాటి చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి కనకయ్య, రవిశాస్త్రి, సలహాదారు ముదుగంటి మధు, సంస్థ ప్రతినిధులు సాయికుమార్, రాజశేఖర్, వెంకటేశ్, సతీశ్, ప్రణయ్, మధు, కార్తిక్, అశోక్, రమేశ్, రవి పలువురు పాల్గొన్నారు.



మానకొండూర్‌లో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, తదితరులు



గంగాధర: బూర్గుపల్లిలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



రామడుగు: వెదిరలో కొలువుదీరిన గణనాథుడు



హుజూరాబాద్‌రూరల్: కాట్రపల్లిలో పూజలు

పూజలందుకోవయ్యా.. గణపయ్యా

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల వాడవాడల్లో శనివారం వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్ఠించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలుచోట్ల మట్టి గణపతులను నెలకొల్పారు. అక్కడక్కడ మండపాలను విద్యుత్ దీపాలతో సర్వంగా సుందరంగా అలంకరించారు. తొలిరోజు భక్తులు, పలువురు ప్రత్యేక పూజలు, అన్నదానం చేశారు. వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో మండపాల వద్దకు డప్పుచప్పుళ్ల మధ్య తరలించారు. గ్రామ కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు భజనలు నిర్వహించారు. వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటాయి. వర్షాకాలం కావడంతో భారీ ఖర్చుతో కూడిన మండపాలు ఏర్పాటు చేశారు. గణేశ్ ఉత్సవ కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



గన్నేరువరంలో మండపం వద్ద హోమం



జమ్మికుంట: వినాయకుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు



రామడుగు: వెలిచాలలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న రామడుగు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు



చిగురుమామిడి: ఇందుర్తిలో పూజలు చేస్తున్న భక్తులు



శంకరపట్నం: కేశవపట్నం రథశాల వీధిలోని వినాయకుడు



తిమ్మాపూర్‌లో..

బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం



హుజూరాబాద్: మాట్లాడుతున్న ప్రభంజన్‌యాదవ్

హుజూరాబాద్: బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని సామాజిక న్యాయ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో బీసీ కులగణన సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సదస్సులో మాట్లాడారు. బీసీలు ఆయా రాజకీయ పార్టీల కోసం పనిచేస్తే పార్టీలు బీసీల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ముందుకుసాగడంలేదన్నారు. సదస్సులో కులజనగణన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గాలిబు అమరేందర్ ముదిరాజ్, ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎరుకల రాజన్న, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కె.వీరాస్వామి, డీఎల్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, సాధన సమితి హుజూరాబాద్ ఇన్‌చార్జి మార్త రవీందర్, విమోజు సదానందం, మాజీ ఎంపీపీ వెంకటరాజ్యం, వేల్పుల ప్రభాకర్, పులి జగన్నాథం, పంజాల రాజకుమారి, టీఎస్ సింగ్, శోభాగౌడ్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

కులగణన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

చిగురుమామిడి: రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తుందని, టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ నియామకమే నిదర్శనమని మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం మాట్లాడారు. ఉన్నత, కీలకమైన పదవులు బహుజనులకు కేటాయించడంతో బలహీన వర్గాలనుంచి సర్వత్రాహర్షం వ్యక్తం అవుతోందని, రానున్న రోజుల్లో బీసీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యాపరంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం నూతన బీసీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషించదగిన విషయమన్నారు. కులగణన చేపట్టిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్‌రెడ్డి, నాయకులు చీకుట్ల సదయ్య పలువురు పాల్గొన్నారు.

గండ్లు పూడ్చివేత



తిమ్మాపూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని మన్నెంపల్లి గ్రామ పరిధి పోగాకులపల్లి నుంచి రామకృష్ణకాలనీకి వెళ్లే రోడ్డుకు పలుచోట్ల గండి పడింది. పలువురు రైతులు సమస్యను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి సొంత డబ్బులతో గండ్లు పూడ్చివేయించారు. సొంతంగా మొరం తెప్పించి గండ్లు పూడ్చివేయించిన అనిల్‌ను రైతులు అభినందించారు. కార్యక్రమంలో రైతులు నిమ్మనగొట్టు అంజయ్య, బొంతల శ్రీనివాస్, పార్నంది వీరయ్య, పార్నంది కిషన్, ముంజం రమేశ్, సుధగోని శ్రావణ్‌కుమార్, ఆంజనేయులు, పార్నంది స్వామి, గుళ్ల సంతోష్, బూడిద మల్లయ్య, నాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

- **రూ. మూడు లక్షల విరాళం**

వీణవంక: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరామాంజనేయ దేవాలయానికి ఇదే గ్రామానికి చెందిన కలికోట శశికుమార్ రూ.3 లక్షల విరాళం ప్రకటించారు. తండ్రి నాగభూషణం జ్ఞాపకార్థం పుస్తెమెట్టెలు, ఆలయ పరిధిలో గ్రానైట్ ఏర్పాటుకు ముందుకువచ్చాడు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు.

- **ఫొటోగ్రాఫర్స్ యూనియన్ సమావేశం**

రామడుగు: మండల కేంద్రంలో ఫొటో, వీడియోగ్రాఫర్స్ రామడుగు మండల సంఘం సమావేశం మండల అధ్యక్షుడు గోపు రాజిరెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సంఘం సభ్యత్వం లేనివారి ఫొటో రేట్ల వల్ల ఫొటో వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారు ఇబ్బందిపడాల్సిన పరిస్థితి వస్తుందని, సభ్యత్వం తీసుకొని నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు.

- **నూతన కార్యవర్గం**

తిమ్మాపూర్: అలుగునూరులో ఆదివారం శ్రీరామాంజనేయ ఆటో కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సర్దార్ రవి, ఉపాధ్యక్షుడిగా సిరిసిల్ల కొమురయ్య, కోశాధికారిగా చిందం కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్ల శ్రీనివాస్, సలహాదారుగా గంజి సంజీవ్, సభ్యులుగా సిల్ల వినోద్, నలిగేటి రాజు, సిరిసిల్ల బాలరాజు, బెజ్జరవేణి యాదగిరి, పొలవేని మల్లేశం, పంగ రమేశ్ ఎన్నికయ్యారు.

- **ఆర్థిక సాయం అందజేత**

జమ్మికుంట: పట్టణానికి చెందిన నిమ్మ కుమార్ ఇటీవల మృతిచెందాడు. కుమార్‌తో చదువుకున్న పదోతరగతి స్నేహితులు ఆదివారం రూ.25 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. డ్రైవర్‌గా జీవనం సాగించిన కుమార్ కుటుంబానికి సహచర డ్రైవర్లు రూ.15 వేలు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. గండ్రపల్లికి చెందిన అపాడపు రాజయ్య ఇటీవల మృతి చెందగా గండ్రపల్లె సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్, అచ్యుత్‌రావు మృతుడి భార్య ఎల్లమ్మకు బియ్యం, రూ.రెండువేల నగదు అందజేశారు. పేదలకు సేవలు అందిస్తున్నామని ఫౌండేషన్ నిర్వాహకుడు ప్రభాకర్‌పటేల్ తెలిపారు.

నిధులు మంజూరు చేయండి



కేంద్రమంత్రి సంజయ్‌తో మున్నూరుకాపులు

గన్నేరువరం: నిధులు మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌కు ఆదివారం బీజేపీ నాయకులు కరీంనగర్‌లో వినతిపత్రం అందజేశారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వడ్లూరు నుంచి పారువెల్ల, ఖాసీంపేట మీదుగా గన్నేరువరం వరకు డబుల్ రహదారి నిర్మాణానికి సుమారు రూ.15 కోట్ల వ్యయం అవుతుందని విన్నవించారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం మానసాదేవి ఆలయ తీర్థప్రసాదాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు, మానసాదేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, బోడ బాలరాంరెడ్డి, బద్దం అనంతరెడ్డి, చెక్కిల చంద్రయ్య, బోడ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రవీందర్, కట్నపెల్లి అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

సంజయ్‌ను కలిసిన మున్నూరుకాపులు

మున్నూరుకాపు సంఘం గన్నేరువరం మండల అధ్యక్షుడు కటకం తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. సంఘం తరపున మండల కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. సంఘం నాయకులు పురంశెట్టి బాలయ్య, గుంటి సంతోష్, సాయిని మల్లేశం, పుల్లెల జగన్మోహన్, రాము, మల్లయ్య, శ్రీధర్, గుండా వెంకటేశ్, వరాల సత్తయ్య, తోట శ్రీనివాస్, మార్గం కనకయ్య, పురంశెట్టి రమేశ్, కొలుపుల అంజయ్య, సతీష్, మోహన్, కొట్టె భూమయ్య, సాయి, కృష్ణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కుల పంపిణీలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ

చొప్పదండి: పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహేశ్, పట్టణశాఖ అధ్యక్షుడు తిరుపతిగౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, గుంటి స్వరూప, గుర్రం రాజేందర్ రెడ్డి, సునీల్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ



నరేందర్‌రెడ్డి

గంగాధర: గంగాధర ఎస్సైగా నరేందర్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట నుంచి గంగాధరకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా స్టేషన్ సిబ్బంది ఎస్ఐకి స్వాగతం పలికారు.



రామడుగు: మండలంలోని కొత్తపల్లి నుంచి కొక్కెరకుంట, మోతె, గోలిరామయ్యపల్లి, కోరటపల్లి నుంచి షానగర్ వెళ్లే రోడ్డు నరకప్రాయంగా మారింది. ఏడు కిలోమీటర్ల మేర భారీ గుంతలు ఏర్పడి బీటీ లేని పరిస్థితి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పదేళ్ల క్రితం బీటీ రోడ్డు నిర్మిస్తే ఆనవాళ్లు లేకుండా తయారైందని, ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు రోడ్డును కమేస్తున్నాయని, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో ఈ రూట్‌లో నడిచిన ఆర్టీసీ బస్సు రద్దుకావడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సుమన్, పంచాయతీరాజ్ ఏఈ, రామడుగు సెల్ నం : 81060 87387

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

సంఘం అభివృద్ధికి కృషి చేయాలి



పద్మను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

తిమ్మాపూర్: సంఘటితంగా నిర్ణయాలు తీసుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని తిమ్మాపూర్ మాజీ జెడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ సూచించారు. ఆదివారం మహాత్మానగర్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక గౌరవం ఉందని, ఆ గౌరవాన్ని కాపాడుకునేలా సభ్యులు నడుచుకోవాలన్నారు. ప్రభుత్వాలు కల్పించే వివిధ పథకాలను వినియోగించుకుని వృత్తిలో నైపుణ్యాలను పెంచుకోవాలని తెలిపారు. నూతన అధ్యక్షుడు కనపర్తి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి చిలుముల వెంకటేశ్వర్లు, నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సలహాదారులు కనపర్తి రమేశ్, దుర్సెట్టి ఆంజనేయులు, రావుల సత్యనారాయణ, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి, వంగళ చక్రపాణి, దుర్సెట్టి నర్సింహచారి, మురళి పాల్గొన్నారు.

చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గం



చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం

జమ్మికుంట: పట్టణంలోని పాత మార్కెట్ ఆవరణలో మలుపు చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోతె స్వామి, ఉపాధ్యక్షుడిగా మారపల్లి పోశెట్టి, చిట్యాల మొగిలి, కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు సంపత్, సంయుక్త కార్యదర్శిగా మడిపల్లి రమేశ్, ఆర్గనైజర్‌గా ఇమ్మడి రాజు, సబ్ ఆర్గనైజర్‌గా రాచపల్లి మహేశ్, ప్రచార కార్యదర్శిగా సదిరపు రమేశ్, ముఖ్య సలహాదారుడిగా రామంచ రాజారాం, కార్యవర్గ సభ్యులుగా జన్నె కొండయ్య, మడిపల్లి రాజేంద్రప్రసాద్, ఈదునూర్ కిషోర్, పులికోటి చంద్రయ్య, శ్రీను ఎన్నికయ్యారు.

పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఆదివారం విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. 17న హన్మకొండలోని టీజీఎన్‌పీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్లు హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టస్వామి, భూక్య రమేశ్‌నాయక్, రవి, ఆదిబాబు, సురేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మండలంలోని కోరపల్లి వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి కి చెందిన వీర్ల రఘు, తోట సంపత్ ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామని, ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

వీణవంకలో...

వీణవంక: మండలంలోని కోర్కల్ గ్రామ మానేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. నరసింహులపల్లి గ్రామానికి చెందిన సుద్దాల రఘు అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ పోలీసులు పట్టుకొని ఠాణాకు తరలించగా కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం వినాయకుడి విగ్రహాన్ని తీసుకొచ్చేందుకు వెళ్తున్న ట్రాక్టర్‌ను కారు ఢీ కొనడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. గ్రామం నుంచి ట్రాక్టర్‌లో జమ్మికుంటకు వెళ్తుండగా కొండపాక నుంచి వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ట్రాలీలో ఉన్న కొంరయ్య, శంకర్, అభినయ్, సతీశ్, చెత్తయ్య, విజయ్‌కు తీవ్ర గాయాలయ్యాయని, ట్రాక్టర్ డ్రైవర్ సుమన్ ఫిర్యాదు మేరకు అజాగ్రత్తగా కారు నడిపిన కారు డ్రైవర్ యాంసాని సతీశ్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

వివాహిత అదృశ్యం

జమ్మికుంట: మున్సిపల్ పరిధి చెందిన ఓ వివాహిత అదృశ్యం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. అబాది జమ్మికుంట గ్రామానికి చెందిన మహిళ ఆగస్టు 22వ తేదీ నుంచి కనిపించడం లేదు. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బాబు ఏడుపు విని లేచి చూసేసరికి భార్య కనిపించలేదని, అత్తగారు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శనివారం భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

గీత కార్మికుడికి గాయాలు

చొప్పదండి: పట్టణానికి చెందిన గీత కార్మికుడు పూదరి లక్ష్మయ్య(50) ఈతచెట్టు పైనుంచి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. స్థానికులు గమనించికరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. లక్ష్మయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య ప్రభుత్వాన్ని కోరారు.